**కవిత**

# కళ్ళు

కళ్ళు
మనసుకి భగవంతుడిచ్చిన
గవాక్షాలు
ఎంతందమైనవి
ఎన్ని భావాలు పలికిస్తాయి
బాహ్య దర్శనంతో
మీనాల్లాంటివని
చెంపకి చారడంతని
కవులు వర్ణిస్తారు కాని
నిజానికి
ఆ కళ్ళు మనసుకి నకళ్ళని
మర్చిపోతారు
కళ్ళవెనక దాగుండే వెతలెన్నో
మధుర స్మృతులెన్నో
హృదయం ద్రవిస్తే
కళ్ళు నీటి చెలమలవుతాయి
బ్రద్దలయితే
క్రోధాగ్ని జ్వాలలు క్రుమ్మరిస్తాయి
మనిషిలో
సుకుమారమైనవి
కఠినాతి కఠినమైనవి కళ్ళే!

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**

**ఫ్లాట్ నం:B-40**

**రోడ్ నం:4**

**జె జె నగర్**

**సైనిక్ పురిపోస్ట్**

**సికింద్రాబాద్**

**500 094**
**సెల్: 9393981918**